క్లుప్తంగా

ప్రతి కూలీకి వంద రోజుల ఉపాధి

మాడుగుల రూరల్: ప్రతి కూలీకి వంద రోజులు పని కల్పించడమే ధ్యేయమని ఏపీవో పి. ఈశ్వరరావు తెలిపారు. గురువారం ఆయన స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో మాట్లాడుతు 2024- 25 ఆర్థిక సంవత్సరంలో 4.62 లక్షల పని దినాలకుగాను రూ.13 కోట్ల వ్యయం చేసే పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మొక్కలు చుట్టూ ట్రెంచ్‌ల ఏర్పాటు, చెరువులను తవ్వించడం, ఫారమ్ పాండ్‌ల నిర్మాణం, మట్టి రహదారులు, పంట కాలువలు నిర్మాణం, మొక్కలు పెంపకం, గృహ నిర్మాణాలకు సంబంధించిన 90 రోజులు పనిదినాలు చేపట్టడం వంటివి పనులు చేయిస్తామన్నారు.

వరసిద్ధి వినాయకునికి విశేష పూజలు



హోమం చేస్తున్న అర్చకులు

రావికమతం: టి.అర్జాపురం బాల వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో గురువారం పంచామృతాలు, పండ్లరసాలతో ప్రత్యేక అభిషేకం, హోమం నిర్వహించారు. సంకష్టహర చతుర్థి సందర్భంగా పలువురి దంపతులతో అర్చకుడు లక్ష్మణరావు దూర్వాయుగ్మార్చన, ప్రత్యేక పుష్పార్చన, విశేష సుగంధ ద్రవ్యాలతో లక్ష్మీగణపతి హోమం చేయించారు.

క్రాష్ ప్రోగ్రాం ప్రారంభం



క్రాష్ ప్రోగ్రాంను ప్రారంభిస్తున్న ఎంపీడీవో చంద్రరావు

మాకవరపాలెం: గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసిన క్రాష్ ప్రోగ్రాంను ఎంపీడీవో చంద్రరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 రోజులపాటు 31 పంచాయతీల పరిధిలో మరమ్మతులకు గురైన బోర్లు, తాగునీటి పథకాలకు క్రాష్ ప్రోగ్రాంలో మరమ్మతులు చేయిస్తామన్నారు. వేసవిలో ఎక్కడా తాగునీటి అవస్థలు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. మండల పరిషత్ ఏవో విజయ కుమారి పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు నిరంతర కృషి



మెరిట్ విద్యార్థులతో ఎంఈవో జాన్ ప్రసాద్, ఉపాధ్యాయులు

మాకవరపాలెం: ప్రాథమికస్థాయి నుంచే విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఎంఈవో జాన్ ప్రసాద్ సూచించారు. గురువారం తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాభివృద్ధికి పాఠశాలలో పలు కార్యక్రమాలు చేస్తుండటంతో ఉపాధ్యాయ సిబ్బందిని ఆయన అభినందించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే, ఉన్నత స్థానాలను అధిరోహిస్తారన్నారు. పాఠశాలలో ఉత్తమ మార్కులు సాధిస్తున్న విద్యార్థులకు జ్ఞాపికలను అందించారు. గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు రవికుమార్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. హెచ్‌ఎం కోసూరు రాము పాల్గొన్నారు.

రామాలయానికి రూ.15 వేల విరాళం

మాడుగుల రూరల్: తాటిపర్తిలో నూతనంగా నిర్మించిన రామాలయానికి మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు రూ.15 వేల విరాళాన్ని ఆలయ కమిటీకి గురువారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఓంద్రు గంగమ్మ, కృష్ణ, గొల్లవిల్లి శ్రీరామూర్తి, నాయకులు పాల్గొన్నారు.

రాజాంలో మద్యం విక్రేత అరెస్ట్

- 16 మద్యం సీసాలు స్వాధీనం

బుచ్చెయ్యపేట: రాజాంలో 16 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని, ఒకరిని అరెస్టు చేశామని ఎస్ఐ డి. ఈశ్వరరావు గురువారం తెలిపారు. గ్రామంలో తమ సిబ్బందితో గాలించగా, నిందితుడు మద్యం విక్రయిస్తుండగా పట్టుకున్నామన్నారు. అతనిపై కేసు నమోదు చేశామన్నారు.

ధర్మశ్రీ ఎన్నికల ప్రచారానికి బ్రహ్మరథం

- చోడవరం పట్టణంలో కార్యక్రమానికి స్పందన
- పార్టీ శ్రేణుల్లో రెట్టించిన ఉత్సాహం



చోడవరంలో ప్రచారం చేస్తున్న విప్ కరణం ధర్మశ్రీ

చోడవరం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, విప్ కరణం ధర్మశ్రీ ఎన్నికల ప్రచారానికి పట్టణ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. పెద్ద ఎత్తున అభిమానులు, మహిళలు మద్దతు పలుకుతుండటంతో పార్టీ శ్రేణుల్లో మరింత జోష్ నెలకొంది. నాలుగో రోజు గురువారం జన కోలాహలం మధ్య ఎన్నికల ప్రచారం చోడవరం పట్టణం వెలమవీధి, లక్ష్మీదేవి పేట, రామకోవెల వీధి ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరిస్తూ యోగ క్షేమాలను అడిగి తెలుసుకోవడంతోపాటు ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి తనను గెలిపించాలని కోరారు. గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థ గ్రామానికే తీసుకొచ్చి ప్రభుత్వ సేవలందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు. మరలా జగన్‌ను సీఎంను చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చిరు వ్యాపారులతో మాట్లాడుతూ వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఐదేళ్లలో తాను చేసిన సేవలను గుర్తించి ఓటువేయాలని అభ్యర్థించారు. తొలుత ఈ ప్రచారంలో ఇంటింటికీ వెళ్లిన ధర్మశ్రీకి మహిళలు హారతులతో నీరాజనం పలికారు. రెట్టించిన ఉత్సాహంతో సాగిన ప్రచారంలో జై జగన్...జై ధర్మశ్రీ అంటూ పార్టీ కార్యకర్తలు, మహిళలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల రమేష్, ఎంపీటీసీ గూనూరు ధనలక్ష్మి రామకృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంపలి ఆనందీశ్వరరావు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి హారిక రామకృష్ణ, డీఆర్‌యూసీ మెంబరు బొడ్డు శ్రీరామ్మూర్తి,పార్టీ పట్టణాధ్యక్షుడు దేవరపల్లి సత్య, ఉప సర్పంచ్ పుల్లేటి వెంకట్రావు, యూత్ ప్రతినిధి గూనూరు రామచంద్రనాయుడు, జిల్లా ఉపాధ్యక్షురాలు బొగ్గ శ్యామల, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, వార్డు మెంబరు గూనూరు రాజు, పట్టణ అధ్యక్షురాలు యర్రా దేవి, జిల్లా మహిళా విభాగం కార్యదర్శి అల్లాడ భవానీ, మండల యూత్ అధ్యక్షుడు పుల్లేటి వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పందిరి శ్రీనువాసరావు, ట్రస్టు బోర్డు చైర్మన్ గూనూరు సత్తిబాబు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే ప్రజా సంక్షేమం



మల్లవరం ప్రచారంలో ఎమ్మెల్యే గణేష్‌కు హారతులు పడుతున్న మహిళలు

- మల్లవరం ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గణేష్

మాకవరపాలెం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజా సంక్షేమం సాధ్యమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన మల్లవరంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వైఎస్సార్‌సీపీ నేత మిడతాన తాతాజీ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా గడపగడపకూ వెళ్లి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఐదేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. విద్య, వైద్యానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేశారన్నారు. గ్రామాల్లోనే ప్రభుత్వ సేవలు అందించేందుకు సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. ప్రజలంతా సంక్షేమాన్ని, చేసిన అభివృద్ధిని గుర్తించి సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మరలా గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ త్వరలో వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో విడుదల కాగానే ఇంటింటికీ వెళ్లి వాటిని ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. వీటితోపాటు 2014లో టీడీపీ మోసపూరిత హామీలను ప్రజలకు వివరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, పార్టీ మండలాధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, సచివాలయ కన్వీనర్ చిటికెల రమణ, పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు గోవిందరావు, యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను, జిల్లా ఉపాధ్యక్షుడు కన్నూరు నాయుడు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ భద్రాచలం, నాయకుడు మూకల బాలకృష్ణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



మల్లవరంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే గణేష్



మల్లవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణేష్

ప్రతి విద్యార్థిపైనా ప్రత్యేక శ్రద్ధ

- పాఠశాలల్లో డైట్ అధ్యాపకురాలు మహాలక్ష్మి తనిఖీ



గొండుపాలెంలో విద్యార్థుల రికార్డులను పరిశీలిస్తున్న అధ్యాపకురాలు మహాలక్ష్మి

కె.కోటపాడు: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థిపైనా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని భీమిలి డైట్ కళాశాల అధ్యాపకురాలు మహాలక్ష్మి తెలిపారు. గొండుపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల, దాలివలస ప్రాథమిక పాఠశాలను ఎంఈవో డీవీడీ ప్రసాద్‌తో కలిసి ఆమె గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అభ్యసన అభివృద్ధి కార్యక్రమంతోపాటు అంత్యపరీక్షల నిర్వహణను పరిశీలించారు. రక్తహీనత సమస్యను అధిగమించేందుకు భోజనం తర్వాత విద్యార్థులకు ఐరన్ మాత్రలు వేయించాలని ఉపాధ్యాయులకు ఎంఈవో ప్రసాద్ సూచించారు. రెండు పాఠశాలల్లో టాపర్లకు బహుమతులు అందించారు. ఉపాధ్యాయుడు ఎల్.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

7 గ్రామాల్లో పోలీసుల కవాతు



మాకవరపాలెంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

మాకవరపాలెం: ఎన్నికల నేపథ్యంలో మండలంలోని ఏడు గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. లచ్చన్నపాలెం, బూరుగుపాలెం, తాడపాల, తూటిపాల, మాకవరపాలెం, వజ్రగడ, పాపయ్యపాలెం గ్రామాల్లో గురువారం ప్రత్యేక పోలీసు బలగాలు మార్చ్‌పాస్ట్ నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణారావు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. ఎవరి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లోనుకానవసరం లేదన్నారు.

ముమ్మరంగా తనిఖీలు



గన్నవరంమెట్ట వద్ద తనిఖీ చేస్తున్న అధికారులు

రావికమతం: జిల్లా పోలీసు కార్యాలయం నుంచి ఆదేశాలు రావడంతో రావికమతం-చినపాచిల జంక్షన్ వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. గురువారం ఇక్కడ ఎస్ఐ ధనంజయ్ ఆధ్వర్యంలో వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.

నాతవరం: గన్నవరం మెట్ట వద్ద వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. పోలీసులు, రెవెన్యూ స్క్వాడ్ ఎంపీడీవో రాంబాబు సంయుక్తంగా గురువారం ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేసి విడిచిపెట్టారు. ఆర్టీసీ బస్సులను సైతం సోదాలు చేశారు.

ఓటరు చైతన్య ర్యాలీ



రావికమతంలో బ్యానర్లు ప్రదర్శిస్తున్న అధికారులు, డ్వాక్రా మహిళల



రోలుగుంటలో ర్యాలీ చేస్తున్న ఉద్యోగులు

రోలుగుంట: రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గురువారం రోలుగుంటలో ఉద్యోగులు ఓటరు చైతన్య ర్యాలీ నిర్వహించారు. ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా ఓటేయాలని పీఆర్ జేఈ ఉమామహేశ్వరుడు, హౌసింగ్ ఏఈ ప్రేమానందం, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు నినదించారు. ఓటు హక్కు విలువ, వినియోగం గురించి తహసీల్దార్ రవిచంద్ర మాట్లాడారు. మండల ఎన్నికల విభాగం ప్రత్యేకాధికారి కె.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రావికమతం: ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎటువంటి ప్రలోభాలకు తావివ్వరాదంటూ డ్వాక్రా మహిళలు, వెలుగు, మండల పరిషత్ సిబ్బంది గురువారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. ఎంపీడీవో భానోజీరావు, ఏవో రూప, వెలుగు ఏపీఎం తిలక్ పాల్గొన్నారు.

తారువకు వైఎస్సార్‌సీపీ శ్రేణుల తాకిడి



బూడి ముత్యాలనాయుడుతో బోయిలకింతాడ నాయకులు, కార్యకర్తలు



ఈర్లె అనురాధను సన్మానిస్తున్న ఒమ్మలి పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి భాస్కరరావు

దేవరాపల్లి/మాడుగుల రూరల్: నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన పార్టీ శ్రేణులతో తారువ కిక్కిరిసింది. గురువారం ఇక్కడ అనకాపల్లి వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, మాడుగుల అసెంబ్లీ అభ్యర్థి ఈర్లె అనురాధలకు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు వెల్లువెత్తారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘ నాయకులు కలిసి ఘనంగా సత్కరించారు. వారిలో పార్టీ మండలాధ్యక్షుడు, బోయిలకింతాడ సర్పంచ్ బూరె బాబూరావు, వెంకటరాజుపురం సర్పంచ్ దాసరి సంతోష్‌కుమార్, తెనుగుపూడి ఉప సర్పంచ్ కాటిపాం పెదనాయుడు, కిల్లాన శ్రీనివాసరావు, దాసరి గోవింద, పెదగోగాడ సర్పంచ్ పైలా వెంకటరావు, పైడంపేటకు చెందిన రొంగలి రమేష్, గోగాడ రామునాయుడు, మాడుగుల మండలం ఒమ్మలి పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి బొద్దాపు భాస్కరరావు, డి. గొటివాడ సర్పంచ్ గోకాడ అర్జున్‌రావు, గోకాడ అప్పలనాయుడు, తాటిపర్తికి చెందిన ఏఎంసీ డైరెక్టరు శీరా సన్నెమ్మ ఉన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

కె.కోటపాడు: చౌడువాడలో మరిడిమాంబ, బంగారమ్మ ఆలయ ద్వితీయ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన ఏర్పాటు చేశారు. సాయంత్రం జిల్లా స్థాయి ఎడ్లబళ్ల పరుగు పందేలు నిర్వహించి నగదు పురస్కారాలు ప్రదానం చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు శిలపరశెట్టి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా ముత్యమాంబ విగ్రహ ప్రతిష్ఠ



అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న బూడి

చీడికాడ: పరవాడ(కరణంగారి) కుటుంబ ఇలవేల్పు ముత్యమాంబ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం గురువారం చీడికాడలో ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నసమారాధనను ప్రారంభించారు. సాయంత్రం జిల్లా స్థాయి ఎడ్లబళ్ల పరుగు పోటీలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, సచివాలయాల కన్వీనర్ ఈర్లి చైతన్య, నాయకులు పరవాడ మహేష్, ప్రసాద్, సిమెంట్ నాయుడు, బొబ్బిలి దేముడు, బలరాం పాల్గొన్నారు.

వడదెబ్బ నివారణకు ప్రత్యేక చర్యలు



వడదెబ్బ నివారణపై అవగాహన కల్పిస్తున్న వైద్య ప్రతినిధి రమ

రోలుగుంట: వడదెబ్బ నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో కోసూరి సూర్యమణి తెలిపారు. ఆమె ఆధ్వర్యంలో గురువారం స్థానిక స్త్రీశక్తి భవన్‌లో వడదెబ్బ లక్షణాలు-జాగ్రత్తలపై వీఆర్పీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. కొండపాలెం, నిండుగొండ గ్రామాలకు చెందిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు వై.రమ, పి.లోవలక్ష్మి మాట్లాడుతూ వేసవి ఎండలకు శరీరమంతా వేడిగా ఉంటుందని, పని ప్రదేశంలోనే కళ్లు తిరిగి పడిపోవడం, దాహం వంటి లక్షణాలు కలిగి ఉంటాయన్నారు. ఆ లక్షణాలున్న వారిని గుర్తించి అక్కడ నుంచి నీడకు తరలించాలన్నారు. జనాలు గుమిగూడకుండా గాలి తగిలేలా ఉంచాలన్నారు. వారు వేసుకున్న దుస్తులు లూజు చేసి ఓఆర్ఎస్ ద్రావణం తాగించాలన్నారు. సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు ప్రోత్సహిస్తే శిక్షార్హులు



మాట్లాడుతున్న తహసీల్దార్ లక్ష్మీనారాయణ

దేవరాపల్లి: బాల్య వివాహాలు చేసుకున్న వారితో పాటు ప్రోత్సహించిన వారు సైతం శిక్షార్హులవుతారని తహసీల్దార్ జి. లక్ష్మీనారాయణ హెచ్చరించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ‘బేటీ బచావో బేటీ పడావో’లో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు వైద్య సిబ్బందికి గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, వైద్యాధికారి ఇ. పూజ్య మేఘన, ఐసీడీఎస్ పీవో వి. మంగతాయారు, జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి డి. లోవరాజు మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు బాలికలను వివాహం చేసుకునే అబ్బాయితోపాటు ఇరువురి తల్లిదండ్రులు, పెద్దలపైన కేసు నమోదు చేస్తామన్నారు. అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లు నిండిన తర్వాత వివాహం చేయాలని ప్రజలకు వివరించాలని సూచించారు. బాల్య వివాహాలు ఎక్కడైనా చేస్తే వెంటనే ఐసీడీఎస్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ పరిపాలన అధికారి జి.వి.రమణ, ఏపీఎం ఎస్. ప్రభాకర్‌రావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం. రాములమ్మ, వెలుగు సీసీలు, ఆశా కార్యకర్తలు, మహిళ సంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు.

పని తీరు మార్చుకోకపోతే చర్యలు



గన్నవరం సచివాలయ సిబ్బందిపై అగ్రహం వ్యక్తం చేస్తున్న ఎంపీడీవో రాంబాబు

నాతవరం: ఎన్నికల సమయంలో నిర్లక్ష్యంగా పని చేసే సిబ్బందిపై చర్యలు తప్పవని ఎంపీడీవో జాగరపు రాంబాబు హెచ్చరించారు. గన్నవరం, ఎం.బి. పట్నం గ్రామ సచివాలయాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఆయా సచివాలయాల పరిధిలో పలు చోట్ల పార్టీ జెండాలు, ఫొటోలు ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడ్ అమల్లో ఉన్నంత కాలం బాధ్యతగా పని చేయాలని చెబుతున్నా ఉదాసీనంగా ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. వెంటనే వాటిని తొలగించాలని, లేదంటే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అదేవిధంగా విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని ఆదేశించారు.

మండల స్థాయి అనుబంధ విభాగాల అధ్యక్షులు వీరే..

నర్సీపట్నం: నర్సీపట్నం నియోజకవర్గంలో మండల స్థాయికి సంబంధించి పలు అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ పార్టీ అధిష్టానం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కమిటీలు ఏర్పాటు చేసినట్లు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. బీసీ సెల్ మండలాధ్యక్షులుగా చిటికెల పెంటయ్యనాయుడు(గొలుగొండ), బంగారు అప్పలనాయుడు(మాకవరపాలెం), పెట్ల అప్పలనాయుడు(నర్సీపట్నం), డి. వీర వెంకట సత్యనారాయణ(నర్సీపట్నం మున్సిపాలిటీ), ఎస్సీ మహిళా విభాగం అధ్యక్షురాళ్లుగా లోచల సుజాత (గొలుగొండ), రుత్తల లక్ష్మి (మాకవరపాలెం), పి. రమణమ్మ(నర్సీపట్నం), బైపురెడ్డి నాగగణలక్ష్మి (నర్సీపట్నం మున్సిపాలిటీ), ఎస్సీ విభాగం అధ్యక్షులుగా పెడపూడి శివసత్యనారాయణ(గొలుగొండ), జి. జానుసుదరరావు (నర్సీపట్నం), ఆరుగల్ల రాజుబాబు(నర్సీపట్నం మున్సిపాలిటీ), నేతల కిరీటి(మాకవరపాలెం), సిహెచ్ గోగిరాజు(నాతవరం), పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులుగా యలమంచిలి రఘురాం (గొలుగొండ), మాకిరెడ్డి అయ్యప్ప(మాకరపాలెం), ఎస్.చంద్రశేఖర్(నర్సీపట్నం), జి.సోమన్నదొర(నాతవరం), పబ్లిసిటీ విభాగం సుర్ల ఆదినారాయణ (గొలుగొండ), బి. అప్పలనాయుడు (మాకరపాలెం), పి. పి నాయుడు(నర్సీపట్నం), జి. రామారావు (నర్సీపట్నం మున్సిపాలిటీ), రైతు విభాగం పోలిరెడ్డి రాజుబాబు (గొలుగొండ), పి. రమణ (మాకరపాలెం), ఎం. వెంకునాయుడు(నర్సీపట్నం), ఎల్. చిన్న అప్పారావు(నర్సీపట్నం మున్సిపాలిటీ), జి.అచ్యియ్యనాయుడు(నాతవరం), విద్యార్థి విభాగం ఆర్.అచ్యుత్‌కుమార్ (గొలుగొండ), ఆర్. వంశీ (మాకరపాలెం), జి.అనిల్(నర్సీపట్నం), కె. శ్రీనువాసరావు(నర్సీపట్నం మున్సిపాలిటీ), ఎ. రమష్ (నాతవరం), వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షులుగా శానాపతి రామ్మూర్తి (గొలుగొండ), ఇ. శ్రీను(మాకరపాలెం), బి.హరిప్రసాద్(నర్సీపట్నం), ఆర్. రామచంద్రకుమార్, (నర్సీపట్నం మున్సిపాలిటీ), జి. కృష్ణరాజు(నాతవరం), యూత్ విభాగం అధ్యక్షులుగా రామకృష్ణనాయుడు (గొలుగొండ), పి.శ్రీను (మాకరపాలెం), డి. సురేష్‌నాయుడు(నర్సీపట్నం), డి. ప్రసాద్ (నర్సీపట్నం మున్సిపాలిటీ), బి.పైడియ్యనాయుడు(నాతవరం), ఎస్టీ విభాగం అధ్యక్షులుగా ఈరె శ్రీనువాస్ (గొలుగొండ), కె. శ్రీను(నాతవరం), మహిళా విభాగం అధ్యక్షురాలిగా కామిరెడ్డి లక్ష్మి(నాతవరం), మైనారిటీ సెల్ కమిటీ అధ్యక్షులుగా షేక్ షాజహాన్ (మాకరపాలెం), సయ్యద్ జాఫర్ షా (నర్సీపట్నం మున్సిపాలిటీ), షేక్ మస్తాన్(నాతవరం) నియమితులయ్యారు.

ఓటు అడగటానికి టీడీపీ నేతలకు సిగ్గు ఉండాలి

- ధ్వజమెత్తిన జెడ్పీటీసీ దొండా రాంబాబు



మంగళాపురంలో ఓటర్లతో మాట్లాడుతున్న జెడ్పీటీసీ రాంబాబు

బుచ్చెయ్యపేట: రాష్ట్రంలో 14 ఏళ్ల పాలించిన తెలుగుదేశం పార్టీ ప్రజలకు ఏం మేలు చేసిందని ఆ పార్టీ నాయకులు ఓటు అడుగుతున్నారని జెడ్పీటీసీ దొండా రాంబాబు విమర్శించారు. గురువారం ఆయన మంగళాపురంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీని రెండోసారి గెలిపించాలని అభ్యర్థించారు. గత టీడీపీ పాలనలో ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా, రైతు, డ్వాక్రా రుణాల మాఫీ చేయకుండా ప్రజలందరిని మోసం చేశారని ధ్వజమెత్తారు. జన్మభూమి కమిటీల పేరుతో పింఛన్లు, గృహాల మంజూరు, ఇతర పథకాల్లో డబ్బులు వసూలు చేసి వారి అనుయాయులకే అందించేవారని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో ఒక్క రూపాయి అవినీతి లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించి దేశంలోనే నంబర్‌వన్ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే వలంటీర్, సచివాలయ వ్యవస్థను ఎత్తేసి, ప్రజల్ని ఇబ్బందులు పెట్టనుందని హెచ్చరించారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే మరలా ముఖ్యమంత్రిగా జగనన్నను, ఎమ్మెల్యేగా కరణం ధర్మశ్రీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజల్ని కోరారు. సర్పంచ్ కంటే వెంకట్ పద్మరేఖ, పేట సర్పంచ్ విజయ్‌కుమార్, కోఆపరేటివ్ అధ్యక్షుడు గోవింద, ఎంపీటీసీ సత్తి అప్పలనరస, నాయకులు అప్పలరాజు, జగ్గు,అప్పలనాయుడు పాల్గొన్నారు.

వైభవంగా మావుళ్లమ్మ పండగ

మాకవరపాలెం: బయ్యవరంలో మావుళ్లమ్మ పండగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులంతా ఉదయం నుంచి ఆలయానికి చేరుకుని అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. రాత్రికి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్ లాలం కాశీవిశ్వనాథ్, సుకల శ్రీను, పెద్దలు పాల్గొన్నారు.